# అధికారంతో మాట్లాడటం

## Speaking With Authority

లేఖనం: మత్తయి 7:28-29

### పాఠం

ఈ ఆఖరి పాఠం యొక్క ఉద్దేశం ఏమిటంటే జీవితాన్ని గూర్చి బోధించిన బోధకునివలె యేసుక్రీస్తును అభినందించడమైయున్నది. మత్తయి తన సువార్తలో పొందుపరచిన యేసు ప్రసంగాన్ని మనం అభ్యసించిన తర్వాత, ఇశ్రాయేలులో యేసు బోధ విన్న జనసమూహాల ఆశ్చర్యాన్ని మనం అభినందించగలం. జీవితాన్ని గూర్చి యేసు కలిగియున్న అంతర దృష్టిని బట్టి మనం కూడా ఆశ్చర్యపడుచున్నాం. అయిననూ, మనం నిజంగా ఆశ్చర్యపడకూడదు. ఒక యంత్రాన్ని కనిపెట్టిన వ్యక్తి ఆ పనిముట్టు యొక్క వాడకాన్ని గూర్చి మరియు పనితనాన్ని గూర్చి అధికారంతో మాట్లాడగలడని మనం ఆశిస్తాము. ఈ లోకం యేసుక్రీస్తు ద్వారా సృజింపబడింది. ఆయన దేవునితో ఉండెను మరియు ఆయన ద్వారా మరియు ఆయన కొరకు అన్నియు సృష్టింపబడెను.

> *ఆయన అదృశ్యదేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడైయున్నాడు. ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు, దృశ్యమైనవి గాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను అధికారములైనను, సర్వమును ఆయన ద్వారాను ఆయననుబట్టియు సృజింపబడెను. ఆయన అన్నిటికంటె ముందుగా ఉన్నవాడు; ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు.* కొలొస్స. 1:15-17

యేసుక్రీస్తును జీవితాన్ని గూర్చి మనం బోధకుని వలె కలిగియుండడమనేది హెన్రీఫోర్డ్‌ను గాని రతన్‌టాటాను గాని మన ఆటో మొబైల్ మెకానిక్‌గా కలిగియుండ డానికి సరిపోలికగా ఉంటుంది. యేసు బోధలు యూదా శాస్త్రుల బోధలకు వ్యత్యాస మైనవిగా ఎలా ఉన్నాయి? నేడు యేసు బోధలకు మతతత్వ వేత్తల బోధలకుఉన్నటువంటి తేడా వంటిదే, ఆనాడు ఉన్న వ్యత్యాసమైయుండెను. క్రొత్త నిబంధనలో ఉన్న జీవనియమము యొక్క క్రియారూపకమైన తెలివి లేకుండా బోధకులు మరియు సువార్తికులు జీవితాన్ని గూర్చి మాట్లాడినప్పుడు, గత అనుభవాన్ని వారు తప్పక మనవి చేస్తూ మరియు వారు చెప్పే దాని యొక్క ఆకర్షణను తెలియచేస్తారు. వారు భవిష్యత్తు విషయాలను తప్పు మూలకంతో ప్రకటిస్తారు. వారి బోధలు తరం నుండి తరానికి మారిపోతాయి. సంస్కృతిపరమైన విధుల చేత వారు రూపుదిద్దుకుంటారు.

యేసు బోధలలో మార్పుకు మరియు తప్పుకు చోటులేదు, ఎందుకంటే ఆయన సంతోషాన్ని గూర్చి మరియు నిత్యత్వ గమ్యాన్ని గూర్చి మాట్లాడెను. సమస్తం ఖచ్చితమైనదియు మరియు సంపూర్ణమైనదైవుంది, ఎందుకంటే మనం ఎలా, ఎందుకు సృష్టించబడ్డాం అనే దానికి ఆయన బోధ సరిపడుతుంది. అయితే తన శిష్యుల కొరకు మిగిలిన ఒకే ఒక నిర్ణయం ఏమిటంటే ఆయన బోధను వారి "స్వభావం"లోనికి అభివృద్ధిపరచు కోవడమైయున్నది. అది పనిచేస్తుందని ఆయన మనకు అభయ మిస్తున్నాడు. "మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులై యుండుడి" అని యేసు కొండ మీద నున్న శ్రోతలకు చెప్పినందువలన వారు ఆశ్చర్యచకితులయ్యారు. ఇది పాటించడానికి వీలు (plausibility) కలిగిన ఒక సవాలై వుంది, ఎందుకంటే మన ఆత్మలు దేవుని యొద్ద నుండి వచ్చినవి.

సాధించుట కొరకైన లక్ష్యం "నీ స్వంత పనిని చేసుకో" లేదా "నీ స్వంత స్వభావమువలె ఉండు" అనే వాటికి పూర్తిగా భిన్నమైనది. ఆహ్లాదం వెంబడి పరుగెడు తున్న మన సమాజంలో బంతి అని పిలువబడే ఒక చిన్న గుండ్రని వస్తువును కంచె అవతలకు కొట్టటం ఘన కార్యం వలె -సంపూర్తి చేయటాన్ని కొంతమంది ఉన్నత లక్ష్యాలుగా కలిగియున్నారు. కొంతమంది దానిని గ్రౌండ్‌లో ఉన్న ఒక కన్నంలో వేయడానికి ప్రయత్నిస్తారు మరియు ఇతరులు దానిని ఒక వృత్తం గుండా విసరుతారు. అయినప్పటికిని, దానిని ఏ మాత్రం కన్నంలో వేయడానికి ఇష్టపడని కలహమాడే బృందము కూడా ఒకటి ఉంది. వారు గుండ్రంగా ఉన్న ఈ వస్తువును వారి చేతులలోనికి తీసుకొని వివిధ ఇతర ప్రజల ప్రక్క నుండి పరుగెత్తుకుంటూ తెల్లటి గీతను దాటతారు. ఆటలు యోగ్యకరమైన సాధకములు, కాని జీవిత లక్ష్యాలుగా మారటాన్ని గూర్చి యోగ్యమైనవిగా ఉండటం కష్టం. ఒక బంతి ఆటకు ఇవ్వబడిన ధ్యాసను పరిగణించి, ఆ చిన్న గుండ్రని వస్తువును ఎలా పొందాలో మనకు బోధిస్తూ తన యొక్క మరింత సమయాన్ని యేసు గడపకపోవడం ఆశ్చర్యకరం.

యౌవనస్థులు మరియు కొంతమంది అంతగా యౌవనస్థులు కాని వారు కూడా బాగా క్రొత్త సొగసుల పట్ల ధ్యాస కలిగియున్నారు. క్రొత్త సొగసు (లేటెస్ట్ ఫ్యాషన్) అనేది వస్త్రాలను ధరించే తీరు వలె అంగీకరించబడింది. ఇది చాలా తక్కువ ధరించే తీరైనా సరే లేదా ఒకవేళ అసలు ధరించడమే లేని తీరైనా సరే లేటెస్ట్ ఫ్యాషన్‌గా అంగీకరించబడుతుంది. యేసుక్రీస్తు సొగసు కోసం మాదిరి కాదు; అయిననూ, మనం చేసే సమస్తం కొరకు ఉన్న మన ఉద్దేశాలను ప్రశ్నించుకోమని ఆయన మనల్ని అడిగాడు. సొగసుగాఉండాలనే ఈ కోరిక వెనుక ఉన్న తలంపు ఏమిటి? చూపించ డానికే కదా? "క్లుప్తంగా ఫ్యాషన్" అంటే కేవలం స్త్రీలు పురుషుల చేత చూడబడేలా కారణమగుటకు రూపొందించబడింది మాత్రమే కాదు, ఆ సొగసులో ఉంచబడిన శరీరం కొరకు పురుషులు దురాశపడునట్లు కారణమయ్యేలా రూపొందింపబడింది. మరొక వ్యక్తి వైపు దురాశ పూరితంగా చూసే బదులు వారు గనుక "కంటిని పెరికి" వేసుకుంటే వారికి మంచిదని యేసు చెప్పాడు. ఈ విషయంపై యేసు అధికారంతో మాట్లాడెనా? లేదా కేవలం ఒక "చేదస్తపు వ్యక్తి" గా ఉండెనా? వాస్తవానికి, తన భర్త కొరకు మరియు తన కుటుంబం కొరకైన ఒక యౌవన స్త్రీ యొక్క ఆరోగ్యకరమైన వాంఛ వ్యభిచారమనే జంతు కార్యంగా మారడం ఆయనకు ఇష్టం లేదు. అలాగే ఒక యౌవన పురుషుని సాధారణ లైంగిక కోరిక వ్యభిచారమనే జంతు కార్యంగా మారడం ఆయనకు ఇష్టం లేదు.

జీవితం యొక్క మన స్వంత హక్కులను మరియు గర్వాన్ని దాచుకోవటం కంటె ప్రేమను నిర్వర్తించి ప్రేరేపించటం మరెంతో ముఖ్యమైనదని మనం తెలుసు కున్నప్పుడు, నేడు ప్రజలు ఆశ్చర్యపోతున్నట్లుగానే, యేసు తన శ్రోతలను ఆశ్చర్య పరిచాడు. మనం ప్రజలను కొన్ని నిర్దిష్టమైన విభాగాలలో పెట్టినట్లయితే మనం హంతకులమయ్యే ప్రమాదంలో ఉన్నామని కనుగొన్నప్పుడు మనం ఆశ్చర్యపడి యుండవచ్చు. ప్రజల్ని "రాకా", లేదా వ్యర్థుడు అని సంబోధించడం కోపం కలిగి యుండుట కంటే మరింత ప్రమాదభరితం. యేసు ఆశ్చర్యపరుస్తున్నాడు ఎందుకంటే ప్రజలు వారేమి చేయాలనుకొంటున్నారో అదే చేస్తారు అనేది ఆయన గ్రహించాడు.

"మనుష్యులు చూడవలెనని" దేవునికి ఆరాధనలో ఇష్టపూర్వకంగా ఎంతమంది తల వంచుతారు? అందరికి తెలిసి కొద్దిమంది మాత్రమే ఉంటారు, అయినా సరే మనలో చాలా మందికి ఈ సమస్య ఉందని యేసుకు తెలుసు. అందుబాటులో ఉన్న ఫలాలన్నిటిని దేవుని నుండి మనం పొందాలని ఆయన కోరుతున్నాడు. నీతిని జరిగించే వివిధమైన మన సాధకాలలో వాటిని ఎలా పొందాలో ఆయన మనకు చెప్పాడు. దేవుడు మాత్రమే మనకు శ్రోత. పరలోకమందున్న మన నిధికి ఆయన పర్యవేక్షకుడు. మనకు ఈ విషయాలు తెలుసు, కాని ఇద్దరు యజమానులకు సేవ చేయడానికి ప్రయత్నిస్తూ, తమ నిధుల కొరకు రెండు ధనాగారాలను నిర్వర్తించే వారిని చూడటం చాలా ఆశ్చర్యం.

మానవుని కళాఖండాల మహిమకు వ్యతిరేకంగా ప్రకృతిపరమైన దేవుని స్వంత చేతి పనిని విభిన్న పరచటం వలన కూడా యేసు తన శ్రోతలను ఆశ్చర్యపరిచాడు. మహిమకు సంబంధించిన ఆయన తీర్పులో, రాజులపైనా మరియు రాజైన సొలొమోను యొక్క కళాకృతులపైనా దేవుని పుష్పములు మొదటి స్థానాన్ని గెలుచుకున్నాయి.

ఆర్థిక పరిస్థితి, మంచి నిర్వాహకత్వం లేదా సరైన వాతావరణం అనే వాటిని ఆధారం చేసుకోక యేసు మనకు ఆహారాన్ని, వస్త్రాలను మరియు నివాసాన్ని దయ చేసాడు. ఆయన అర్పణ మన విశ్వాసం యొక్క తేలికైన కార్యంపై ఆధారపడి యుండెను. ఆయన అడిగినదంతయు ఒక్కటే, అదేమిటంటే -దేవుని రాజ్యాన్ని మరియు ఆయన నీతిని మన జీవితాలలో మొదటి స్థానమందు ఉంచాలి. సూటిగా మరియు తేలికైన పద్ధతిలో దేవుడు తన సంరక్షణను అనుగ్రహించాడు, అయినా సరే ప్రపంచంలో ఉన్న ప్రజలందరూ అనుదిన జీవితానికి కావలసిన అవసరతలు లేకుండా వెళ్ళుచున్నారు.

ఇతరులతో కలిసియుండే "బంగారపు నియమము" వంటి విధానాన్ని అనుగ్రహించింది మానవుడు కాదు. యేసు ఈ ఆశ్చర్యకరమైన సలహాను అను గ్రహించాడు. లోకం ప్రారంభమైనప్పటి నుండి వారేమి వాగ్దానం చేసారో దానిని నెరవేరని నాయకులను మనుష్యులు వెంబడించుచున్నారు. వారిని బహుదూరం వెంబడించకముందే కాబోయే నాయకుల జీవితాల ఫలాలను మనం పరిశీలించాలని సలహా ఇచ్చింది యేసుక్రీస్తే.

తీర్పుదినం మరింత ఆశ్చర్యపరిచే దినంగా ఉంటుంది. మీరు క్రైస్తవులుగా, యేసు ముందు నడుస్తూ ఉన్నప్పుడు "నేను మిమ్మును ఎన్నడును ఎరుగను, నా యొద్ద నుండి తొలగిపోవుడి" అని ఆయన చెప్పుచున్నట్లుగా ఒక్కసారి ఊహించండి. అయితే ఇప్పుడు దేవుని చిత్తాన్ని జరిగించుటను బట్టి ఈ ఆశ్చర్యకరమును మనం తప్పించుకోగలం.

కొండ మీద ప్రసంగం ప్రతి తరానికి సంబంధించిన ప్రజలను ఆశ్చర్యపరిచింది. దీనిలోని భాగాలు మరియు ముక్కలు ప్రజల జీవితాలలో సహకరించినట్లుగా కనబడుచున్నది. కొంత మంది ఇది పనిచేస్తుందో లేదోనని సందేహించారు, మరికొంతమంది దీనిని కంఠస్థం చేశారు, ఇంకొంత మంది వారి గోడలపై అలంకరించు కున్నారు. కాని దానిని మన స్వంత జీవితంగా చేసుకొన్నప్పుడు మాత్రమే నిజమైన శక్తి వస్తుంది. అదే జీవితం.

*ఆత్మయే జీవింపచేయుచున్నది; శరీరము కేవలము నిష్ప్రయోజనము, నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునైయున్నవి.* *యోహాను 6:63.*

మనం ఉండాలని కోరుకుంటున్న సమస్తం ఉండేలా ఆశ్చర్యకరమైన సవాలును యేసు మనకిచ్చాడు. ఒక సంతోషకరమైన మానవుని వైఖరులను ఆయన మనకిచ్చాడు. ఈ వైఖరులతో వచ్చు ఆశ్చర్యపరిచే ఫలాల జాబితాను కూడా ఆయన మనకిచ్చాడు. తన తండ్రి తనకిచ్చిన అధికారంతో యేసు మాట్లాడాడు.

## చర్చ కోసం ప్రశ్నలు

1. ఇశ్రాయేలులో యేసు ప్రసంగాలను విన్న వారి ఆశ్చర్యంలో మనమెలా పాలుపంచు కోగలం?
2. మన జీవితంపై యేసు అధికారం గల వ్యక్తిగా ఉండేలా మనమెందుకు తప్పక ఆశించాలి?
3. ఇశ్రాయేలులో ఉన్న శాస్త్రులు, బోధకుల పలుకులకు యేసు బోధలు వ్యత్యాస మైనవిగా ఎలా ఉన్నాయి?
4. సంఘంలో బోధకులు జీవితాన్ని గూర్చి మాట్లాడే ముందు వారు నేర్చు కోవలసింది ఏమిటి?
5. ప్రజలు శ్రద్ధ కలిగి సాధించుటకు మానవుని అవసరతను సంతృప్తి పరచుట కొరకు ఉన్న లక్ష్యాలను కొన్నిటిని పేర్కొనండి.
6. నీ జాబితా ప్రకారం యేసు తలంపుల గురించి ఎందుకు మాట్లాడాడు?
7. లోక రాజ్యంలో ప్రజల్ని ఆశ్చర్యపరిచే కొండ మీద ప్రసంగంలోని జీవమునిచ్చు ఆత్మ నియమాలను పేర్కొనండి.
8. బాగా మతపరమైన కొంత మంది ప్రజలకు తీర్పు దినం అనేది మరింత ఆశ్చర్యాన్ని గొల్పేదిగా ఎందుకు ఉంది?